క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్త మృతి



నివాళులర్పిస్తున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లికి చెందిన దొండపాటి చిన్న వెంకటేశ్వర్లు (56) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చిన్న వెంకటేశ్వర్లు కుటుంబానికి తాను అండగా ఉంటానని శివప్రసాదరెడ్డి భరోసా ఇచ్చారు.

బైకు అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

కురిచేడు: బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని పెనగమూరు వద్ద మంగళవారం జరిగింది. వివరాలు.. అలవలపాడు గ్రామానికి చెందిన గాడిపత్రి వెంకట నారాయణ, రావి వెంకటేశ్వర్లు, నక్కా శ్రీనులు బైకుపై వెళ్లి కురిచేడులో పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరారు. పెనగమూరు వద్దకు వెళ్లేసరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కురిచేడు తరలించారు.

దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద విస్తృత తనిఖీలు

గిద్దలూరు రూరల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని దిగువమెట్ట అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద మంగళవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి.సిద్ధార్ధ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నుంచి నంద్యాలకు, నంద్యాల నుంచి గిద్దలూరుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహన వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, అరిగెల వెంకటరామయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు ధ్వంసం



ధ్వంసమైన సిమెంటు బెంచీ

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు సిమెంటు బెంచీలు, దిమ్మెలను ధ్వంసం చేశారు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయగా ఆకతాయిలు ధ్వంసం చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

రూ.1.20 లక్షలు సీజ్

కురిచేడు: మండలంలోని వెంగాయపాలెం సమీపంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో సోమవారం రాత్రి రూ.1.20 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్వో లోకేశ్వరరావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పంచనామాతో కేసు నమోదు చేశామన్నారు. తదుపరి చర్యలకు డిస్ట్రిక్ట్ నోడల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఖజానాకు నగదు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.

ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉంది

- గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



కంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా ఓట్లు అభ్యర్థించే అర్హత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కంభం పంచాయతీ పరిధిలో గచ్చుకాలువ వీధి, కోనేటి వీధి, సాదుమియా వీధి, చౌక్ సెంటర్, జుమ్మామసీదు సెంటర్, తెలుగు వీధి, శీలం వీధి, సంగా వీధి, రాత్రి కందులాపురం పంచాయతీ పరిధిలోని కందులాపురం కాలనీ, ఎల్‌బీఎస్ నగర్, ఎస్ఎల్‌వీ బీఈడీ కళాశాలలో ముఖ్య నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. కోనేటి వీధిలోని షాదీఖానాలో, రాత్రి కందులాపురం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, ఇంతమంచి ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలే ప్రచారకార్యకర్తలుగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లంచాలు, వివక్ష లేని సంక్షేమ పాలన ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, రసూల్, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, సబ్బసాని సాంబశివారెడ్డి, నరాల ఈశ్వరరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి జనార్దన్, గంగారపు కృష్ణ, శరభారెడ్డి, రఫీ, ఇస్మాయిల్, మున్నా, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, బాజిద్, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సహకరించండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మాట్లాడుతున్న అన్నా రాంబాబు

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, జగనన్న అభిమానులకు ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి అందరూ పెద్దసంఖ్యలో హాజరయ్యారని, అదే ఉత్సాహం రానున్న ఎన్నికల్లోనూ చూపాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ శ్రేణులకు అండగా నిలుస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిపై విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

అన్నాను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



రాయవరంలో మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె పిలుపు

మార్కాపురం రూరల్: వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని రాయవరం గ్రామంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోమారు సీఎం కావాలన్నారు. కార్యకర్తలందరూ సైనికుల్లాగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంపీటీసీ దేవండ్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ నారాయణరెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గాయం రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు ధర్మానాయక్, మాలకొండయ్య, సీహెచ్ రమణారెడ్డి, పత్తి వెంగన్న తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ప్రచారంలో పాల్గొన్న అన్నా కృష్ణచైతన్య, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరో అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. మంగళవారం పట్టణంలోని 7, 19 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ, రైతు భరోసా, అమ్మఒడి, పింఛన్లు తదితర పథకాలు పేదల జీవన స్థితిగతులను మార్చాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్‌మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, కొత్త కృష్ణ, డి.హర్షిత, సిరాజ్, కోఆప్షన్ మెంబరు అమీరుల్లాఖాన్, కరీముల్లా, రోజ్‌లిడియా, కరీంబాషా, చిన్నషెక్షా, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, తోట సత్యనారాయణ, షేక్ నజీర్, పెరుమాళ్ల కాశీరావు, తడికమళ్ల బాలసుబ్బారావు, పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజగోపురాల ప్రతిష్ఠ ఉత్సవాలు



ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురంటౌన్: ప్రసిద్ధ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో నాలుగు ప్రాకార గోపురాల కలశ స్థాపన, నూతన ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ లక్ష్మీ నరసింహ హోమం, కళశాలకు ధ్వజస్తంభానికి ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు మాఢవీధుల్లో భక్తులు ప్రదక్షిణ చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

నేడు 'మన ఊరికి మన చంద్రశేఖరన్న'

పెద్దదోర్నాల: మండల పరిధిలోని చింతల గిరిజన గూడెంతో పాటు చిన్న గుడిపాడు గ్రామాల్లో బుధవారం మన మన ఊరికి, మన చంద్రశేఖరన్న కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు చింతల గిరిజనగూడెం, సాయంత్రం 4 గంటలకు చిన్నగుడిపాడులో నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బైక్‌లపై టీడీపీ స్టిక్కర్లు



గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొందరు కిందిస్థాయి నాయకులు బైక్‌లపై ఎటువంటి అనుమతులు లేకుండా టీడీపీకి సంబంధించిన స్టిక్కర్లను వేసుకుని బాహాటంగానే తిరుగుతున్నారు. టీడీపీ గుర్తు సైకిల్, అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి బొమ్మతో కూడిన స్టిక్కర్లు వేసుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల వ్యవహారశైలిపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో అనుమతులు లేకుండా బైక్‌లపై టీడీపీకి చెందిన గుర్తులు ఎలా వేసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేటువంటి ఇటువంటి స్టిక్కర్లను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనాల తనిఖీ

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో, పందిళ్లపల్లె టోల్ ప్లాజా వద్ద వాహనాలను ఎస్సై నరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో మద్యం, నగదు, మారణాయుధాల రవాణాను నియంత్రించే చర్యల్లో భాగంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సరైన ఆధారాలు లేకుండా పిల్లల ఫీజు కోసం, వైద్యం కోసం నగదు బయటకు తీసుకెళ్లవద్దని ప్రయాణికులకు ఎస్సై సూచించారు.

కనుల పండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో వెలుగొండ మారుమోగింది. ఉభయదాతలుగా గార్లదిన్నె గ్రామస్తులు, దేవస్థాన కమిటీ వ్యవహరించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు. భక్తుల కోసం సాంస్కృతిక నాటకాలు ప్రదర్శించారు. పొదిలి సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై మాధవరావు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన బూచేపల్లి



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బూచేపల్లి మాట్లాడుతూ రంజాన్ నెల సందర్భంగా అందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. అల్లా దయతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, పాతెం హుస్సేన్, పాతెం రహమాన్, హుస్సేన్, ఖాశీం, మత పెద్దలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం: బూచేపల్లి



నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తానని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని భీమవరం టీడీపీ నాయకుడు దాసరి హనుమంతరావు కాలనీకి చెందిన 15 మందితో కలిసి సోమవారం దర్శిలోని పార్టీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి నూతనంగా పార్టీలో చేరే వారికి వైఎస్సార్ సీపీ కండువాతో స్వాగతం పలికారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి మనందరం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకొని ఆయన రుణం తీర్చుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో దాసరి హనుమంతురావు, దాసరి కోటయ్య, అంజలి, సోంబత్తిన ధనుంజయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచి అనుమలమూడి వెంకట్రావు, నాయకులు గోపాల్, నల్లమోతు రామకృష్ణ, మక్కెన రమేష్ పాల్గొన్నారు.

ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉంది



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నల్లబండ బజారులో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, నాసరి సుభాషిణీ, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్ రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ దాస్

పెద్దారవీడు: మండలంలోని కంభంపాడు, మల్లవరం గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్ కేంద్రాలు, గ్రామ సచివాలయాన్ని తహసీల్దార్ కె. దాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లఘించిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వీఆర్వో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

కురిచేడు: ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ సీతారామయ్య ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎన్నికల విధులతో పాటు గ్రామాల్లోని ప్రజల అవసరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, ఈఓఆర్డీ ప్రసాదరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వీట్లు, ఐస్‌క్రీం షాపులపై అధికారుల దాడులు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని వివిధ దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ అధికారులు, జిల్లా వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మార్కాపురం పట్టణంలోని స్వీటు షాపులు, ఐస్‌క్రీమ్ తయారీ దారులపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో దాడులు చేశారు. నాగులవరం రోడ్డులో, సత్యనారాయణ స్వామి గుడి, పాత బస్టాండు ప్రాంతాల్లో ఉన్న ఐస్ క్రీమ్ అమ్మే దుకాణాలు స్వీట్ షాపులపై దాడులు నిర్వహించి శాంపిల్స్ సేకరించినట్లు ఇన్‌స్పెక్టర్ రియాజ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నరసింహ తెలిపారు. తయారీ డేట్ లేని కొన్ని ఉత్పత్తులు గుర్తించినట్లు తెలిపారు. దాడుల్లో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ ఉన్నారు.

మహనీయులు సర్దార్ పాపన్న గౌడ్



నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు

మార్కాపురం: పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ అని గౌడ సంఘ నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ ఐ.రంగస్వామిగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో తొలి బహుజన వీరుడని, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి గొల్కొండ కోటను ఏలిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో జి.రమణగౌడ్, బి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, రంగారావు, గౌరవ అధ్యక్షుడు కేవీ నరసింహారావు, దొంత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న మెడంవారిపల్లె సబ్‌స్టేషన్

రాచర్ల: మండలంలోని మెడంవారిపల్లెలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌కో రూ.30 లక్షలతో కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. రైతుల కోసం వేసవిలో మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన సబ్‌స్టేషన్ నిర్మాణాలు వేగవంతంగా సాగుతున్నాయి. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం మరింత కృషి చేస్తోంది. మెడంవారిపల్లె నూతన సబ్‌స్టేషన్ పరిధిలో సోమిదేవిపల్లె, గుడిమెట్ట, రామాపురం, సత్యవోలు, శీలంవెంకటరెడ్డిపల్లె, మెడంవారిపల్లె, సంగపేట గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో దాదాపు 450 వ్యవసాయ బోర్లు కనెక్షన్‌లు ఉండగా అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. లోఓల్టేజీ సమస్యను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని మెడంవారిపల్లె గ్రామానికి రూ.30 లక్షలతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేశారు. ఇప్పటికే దాదాపు సబ్‌స్టేషన్ పనులు చివరి దశలో ఉన్నాయి. మెడంవారిపల్లె సబ్‌స్టేషన్ ఏర్పాటుతో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో లోఓల్టేజీ సమస్య తీరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లో ఓల్టేజీ సమస్య తీరుతుంది



నాకు ఏడు ఎకరాల పొలం ఉంది. పొలంలో ఒక బోరు ఉంది. అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. పగటిపూట 9 గంటల కరెంటు సక్రమంగా వచ్చేది కాదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రూ.30 లక్షలతో మెడంవారిపల్లెలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో వ్యవసాయ విద్యుత్ సమస్య తీరుతుంది. విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తయితే వ్యవసాయ, గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

– గుడిమెట్ల భూపాల్, గుడిమెట్ట, రైతు

సేద్యానికి కరెంటు సమస్య ఉండదు



అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో అధిక లోడు కారణంగా మెడంవారిపల్లె గ్రామానికి లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకునే వారు కాదు. ఇటీవలే గ్రామంలో కొత్తగా సబ్‌స్టేషన్ నిధులు మంజూరు చేశారు. సబ్‌స్టేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. సబ్‌స్టేషన్ పనులు పూర్తికాగానే సేద్యానికి కరెంటు సమస్య ఉండదు.

– ఎదుమండ్ల రంగస్వామి, మెడంవారిపల్లె, రైతు

జగనన్నతోనే సంక్షేమ రాష్ట్రం



పార్టీలో చేరిన వారితో తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఏపీ సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లె, బట్టువానిపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని, ఇది ఓర్వలేని చంద్రబాబు తన మనుషుల ద్వారా వలంటీర్లను నిలిపివేయించి సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్‌లు అందించే విధంగా ఈసీ నుంచి ఆర్డర్లు తెచ్చుకున్నారని మండిపడ్డారు. తొలుత యర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఇజ్రాయిల్ పేటకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్రపోలు సుందరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబుల రెడ్డి, నాయకులు గాలి శ్రీనివాసులురెడ్డి, రావూరి సుబ్బారావు, ఎస్.వెంకటరెడ్డి, గోరంట్ల కనకరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్త మృతి



నివాళులర్పిస్తున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లికి చెందిన దొండపాటి చిన్న వెంకటేశ్వర్లు (56) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చిన్న వెంకటేశ్వర్లు కుటుంబానికి తాను అండగా ఉంటానని శివప్రసాదరెడ్డి భరోసా ఇచ్చారు.

బైకు అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

కురిచేడు: బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని పెనగమూరు వద్ద మంగళవారం జరిగింది. వివరాలు.. అలవలపాడు గ్రామానికి చెందిన గాడిపత్రి వెంకట నారాయణ, రావి వెంకటేశ్వర్లు, నక్కా శ్రీనులు బైకుపై వెళ్లి కురిచేడులో పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరారు. పెనగమూరు వద్దకు వెళ్లేసరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కురిచేడు తరలించారు.

దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద విస్తృత తనిఖీలు

గిద్దలూరు రూరల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని దిగువమెట్ట అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద మంగళవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి.సిద్ధార్థ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నుంచి నంద్యాలకు, నంద్యాల నుంచి గిద్దలూరుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహన వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, అరిగెల వెంకటరామయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు ధ్వంసం



ధ్వంసమైన సిమెంటు బెంచీ

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు సిమెంటు బెంచీలు, దిమ్మెలను ధ్వంసం చేశారు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయగా ఆకతాయిలు ధ్వంసం చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

రూ.1.20 లక్షలు సీజ్

కురిచేడు: మండలంలోని వెంగాయపాలెం సమీపంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో సోమవారం రాత్రి రూ.1.20 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్వో లోకేశ్వరరావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పంచనామాతో కేసు నమోదు చేశామన్నారు. తదుపరి చర్యలకు డిస్ట్రిక్ట్ నోడల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఖజానాకు నగదు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.

ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉంది

- గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



కంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా ఓట్లు అభ్యర్థించే అర్హత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కంభం పంచాయతీ పరిధిలో గచ్చుకాలువ వీధి, కోనేటి వీధి, సాదుమియా వీధి, చౌక్ సెంటర్, జుమ్మామసీదు సెంటర్, తెలుగు వీధి, శీలం వీధి, సంగా వీధి, రాత్రి కందులాపురం పంచాయతీ పరిధిలోని కందులాపురం కాలనీ, ఎల్‌బీఎస్ నగర్, ఎస్‌ఎల్‌వీ బీఈడీ కళాశాలలో ముఖ్య నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. కోనేటి వీధిలోని షాదీఖానాలో, రాత్రి కందులాపురం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, ఇంతమంచి ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలే ప్రచారకార్యకర్తలుగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లంచాలు, వివక్ష లేని సంక్షేమ పాలన ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, రసూల్, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, సబ్బసాని సాంబశివారెడ్డి, నరాళ ఈశ్వరరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి జనార్దన్, గంగారపు కృష్ణ, శరభారెడ్డి, రఫీ, ఇస్మాయిల్, మున్నా, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, బాజిద్, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సహకరించండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మాట్లాడుతున్న అన్నా రాంబాబు

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురంలో సోమవారం వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, జగనన్న అభిమానులకు ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి అందరూ పెద్దసంఖ్యలో హాజరయ్యారని, అదే ఉత్సాహం రానున్న ఎన్నికల్లోనూ చూపాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ శ్రేణులకు అండగా నిలుస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిపై విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

అన్నాను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



రాయవరంలో మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె పిలుపు

మార్కాపురం రూరల్: వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని రాయవరం గ్రామంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు సీఎం కావాలన్నారు. కార్యకర్తలందరూ సైనికుల్లాగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంపీటీసీ దేవండ్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ నారాయణరెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గాయం రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు ధర్మానాయక్, మాలకొండయ్య, సీహెచ్ రమణారెడ్డి, పత్తి వెంగన్న తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ప్రచారంలో పాల్గొన్న అన్నా కృష్ణచైతన్య, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరో అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య కోరారు. మంగళవారం పట్టణంలోని 7, 19 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ, రైతు భరోసా, అమ్మఒడి, పింఛన్లు తదితర పథకాలు పేదల జీవన స్థితిగతులను మార్చాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్‌మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, కొత్త కృష్ణ, డి.హర్షిత, సిరాజ్, కోఆప్షన్ మెంబరు అమీరుల్లాఖాన్, కరీముల్లా, రోజ్‌లిడియా, కరీంబాషా, చిన్నషెక్షా, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, తోట సత్యనారాయణ, షేక్ నజీర్, పెరుమాళ్ల కాశీరావు, తడికమళ్ల బాలసుబ్బారావు, పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజగోపురాల ప్రతిష్ఠ ఉత్సవాలు



ఆలయంలో హోమాలు నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురంటౌన్: ప్రసిద్ధ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో నాలుగు ప్రాకార గోపురాల కలశ స్థాపన, నూతన ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ లక్ష్మీ నరసింహ హోమం, కళశాలకు ధ్వజస్తంభానికి ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు మాఢవీధుల్లో భక్తులు ప్రదక్షిణ చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

నేడు 'మన ఊరికి మన చంద్రశేఖరన్న'

పెద్దదోర్నాల: మండల పరిధిలోని చింతల గిరిజన గూడెంతో పాటు చిన్న గుడిపాడు గ్రామాల్లో బుధవారం మన మన ఊరికి, మన చంద్రశేఖరన్న కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు చింతల గిరిజనగూడెం, సాయంత్రం 4 గంటలకు చిన్నగుడిపాడులో నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపత్రి చంద్రశేఖర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బైక్‌లపై టీడీపీ స్టిక్కర్లు



గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొందరు కిందిస్థాయి నాయకులు బైక్‌లపై ఎటువంటి అనుమతులు లేకుండా టీడీపీకి సంబంధించిన స్టిక్కర్లను వేసుకుని బాహాటంగానే తిరుగుతున్నారు. టీడీపీ గుర్తు సైకిల్, అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి బొమ్మతో కూడిన స్టిక్కర్లు వేసుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల వ్యవహారశైలిపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో అనుమతులు లేకుండా బైక్‌లపై టీడీపీకి చెందిన గుర్తులు ఎలా వేసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేటువంటి ఇటువంటి స్టిక్కర్లను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనాల తనిఖీ

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో, పందిళ్లపల్లె టోల్ ప్లాజా వద్ద వాహనాలను ఎస్సై నరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో మద్యం, నగదు, మారణాయుధాల రవాణాను నియంత్రించే చర్యల్లో భాగంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సరైన ఆధారాలు లేకుండా పిల్లల ఫీజు కోసం, వైద్యం కోసం నగదు బయటకు తీసుకెళ్లవద్దని ప్రయాణికులకు ఎస్సై సూచించారు.

కనుల పండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో వెలుగొండ మారుమోగింది. ఉభయదాతలుగా గార్లదిన్నె గ్రామస్తులు, దేవస్థాన కమిటీ వ్యవహరించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు. భక్తుల కోసం సాంస్కృతిక నాటకాలు ప్రదర్శించారు. పొదిలి సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై మాధవరావు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన బూచేపల్లి



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి దుశ్శాలువాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బూచేపల్లి మాట్లాడుతూ రంజాన్ నెల సందర్భంగా అందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. అల్లా దయతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, పాణెం హుస్సేన్, పాణెం రహమాన్, హుస్సేన్, ఖాశీం, మత పెద్దలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం: బూచేపల్లి



నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తానని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని భీమవరం టీడీపీ నాయకుడు దాసరి హనుమంతరావు కాలనీకి చెందిన 15 మందితో కలిసి సోమవారం దర్శిలోని పార్టీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి నూతనంగా పార్టీలో చేరే వారికి వైఎస్సార్ సీపీ కండువాతో స్వాగతం పలికారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి మనందరం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకొని ఆయన రుణం తీర్చుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో దాసరి హనుమంతురావు, దాసరి కోటయ్య, అంజలి, సోంబత్తిన ధనుంజయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచి అనుమలమూడి వెంకట్రావు, నాయకులు గోపాల్, నల్లమోతు రామకృష్ణ, మక్కెన రమేష్ పాల్గొన్నారు.

ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉంది



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నల్లబండ బజారులో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, నాసరి సుభాషిణి, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ దాస్

పెద్దారవీడు: మండలంలోని కంభంపాడు, మల్లవరం గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్ కేంద్రాలు, గ్రామ సచివాలయాన్ని తహసీల్దార్ కె. దాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వీఆర్వో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

కురిచేడు: ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ సీతారామయ్య ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఎన్నికల విధులతో పాటు గ్రామాల్లోని ప్రజల అవసరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, ఈఓఆర్డీ ప్రసాదరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వీట్లు, ఐస్‌క్రీం షాపులపై అధికారుల దాడులు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని వివిధ దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ అధికారులు, జిల్లా వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మార్కాపురం పట్టణంలోని స్వీటు షాపులు, ఐస్‌క్రీమ్ తయారీ దారులపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో దాడులు చేశారు. నాగులవరం రోడ్డులో, సత్యనారాయణ స్వామి గుడి, పాత బస్టాండు ప్రాంతాల్లో ఉన్న ఐస్‌క్రీమ్ అమ్మే దుకాణాలు స్వీట్ షాపులపై దాడులు నిర్వహించి శాంపిల్స్ సేకరించినట్లు ఇన్‌స్పెక్టర్ రియాజ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నరసింహ తెలిపారు. తయారీ డేట్ లేని కొన్ని ఉత్పత్తులు గుర్తించినట్లు తెలిపారు. దాడుల్లో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ ఉన్నారు.

మహనీయులు సర్దార్ పాపన్న గౌడ్



నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు

మార్కాపురం: పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ అని గౌడ సంఘ నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ ఐ.రంగస్వామిగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో తొలి బహుజన వీరుడని, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి గొల్కొండ కోటను ఏలిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో జి.రమణగౌడ్, బి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, రంగారావు, గౌరవ అధ్యక్షుడు కేవీ నరసింహరావు, దొంత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న మెడంవారిపల్లె సబ్‌స్టేషన్

రాచర్ల: మండలంలోని మెడంవారిపల్లెలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌కో రూ.30 లక్షలతో కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. రైతుల కోసం వేసవిలో మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన సబ్‌స్టేషన్ నిర్మాణాలు వేగవంతంగా సాగుతున్నాయి. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం మరింత కృషి చేస్తోంది. మెడంవారిపల్లె నూతన సబ్‌స్టేషన్ పరిధిలో సోమిదేవిపల్లె, గుడిమెట్ట, రామాపురం, సత్యవోలు, శీలంవెంకటరెడ్డిపల్లె, మెడంవారిపల్లె, సంగపేట గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో దాదాపు 450 వ్యవసాయ బోర్లు కనెక్షన్‌లు ఉండగా అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. లోఓల్టేజీ సమస్యను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని మెడంవారిపల్లె గ్రామానికి రూ.30 లక్షలతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేశారు. ఇప్పటికే దాదాపు సబ్‌స్టేషన్ పనులు చివరి దశలో ఉన్నాయి. మెడంవారిపల్లె సబ్‌స్టేషన్ ఏర్పాటుతో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో లోఓల్టేజీ సమస్య తీరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లో ఓల్టేజీ సమస్య తీరుతుంది



నాకు ఏడు ఎకరాల పొలం ఉంది. పొలంలో ఒక బోరు ఉంది. అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. పగటిపూట 9 గంటల కరెంటు సక్రమంగా వచ్చేది కాదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రూ.30 లక్షలతో మెడంవారిపల్లెలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో వ్యవసాయ విద్యుత్ సమస్య తీరుతుంది. విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తయితే వ్యవసాయ, గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

– గుడిమెట్ట భూపాల్, గుడిమెట్ట, రైతు

సేద్యానికి కరెంటు సమస్య ఉండదు



అనుమలవీడు సబ్‌స్టేషన్ దూరం కావడంతో అధిక లోడు కారణంగా మెడంవారిపల్లె గ్రామానికి లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకునే వారు కాదు. ఇటీవలే గ్రామంలో కొత్తగా సబ్‌స్టేషన్ నిధులు మంజూరు చేశారు. సబ్‌స్టేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. సబ్‌స్టేషన్ పనులు పూర్తికాగానే సేద్యానికి కరెంటు సమస్య ఉండదు.

– ఎదుమండ్ల రంగస్వామి, మెడంవారిపల్లె, రైతు

జగనన్నతోనే సంక్షేమ రాష్ట్రం



పార్టీలో చేరిన వారితో తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఏపీ సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లె, బట్టువానిపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని, ఇది ఓర్వలేని చంద్రబాబు తన మనుషుల ద్వారా వలంటీర్లను నిలిపివేయించి సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్‌లు అందించే విధంగా ఈసీ నుంచి ఆర్డర్లు తెచ్చుకున్నారని మండిపడ్డారు. తొలుత యర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఇజ్రాయిల్ పేటకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్రపోలు సుందరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, నాయకులు గాలి శ్రీనివాసులురెడ్డి, రావూరి సుబ్బారావు, ఎస్.వెంకటరెడ్డి, గోరంట్ల కనకరావు పాల్గొన్నారు.